# దొంగాడిదలు

— సత్యవతి.

**చట్టం ముందు అందరూ సమానమె అన్నది రాజ్యాంగంలో వున్నా ఆచరణలో అసామాన్యమైన అసమానతను సృష్టిస్తున్న దొంగాడిదల కథ ఇది.**

'రిపోర్టు తీసుకెళ్ళిచ్చావా, ఏమన్నారు" మేష్టారు అడిగారు.

"ఇచ్చానండి. దొరికితే యిస్తామన్నారండి. అయినా అసలు చెయ్యిజారిపోయింది మళ్ళీ మన చేతికొస్తుందంటే ఎట్లాగండీ నమ్మటం" కుటుంబరావు నిరాశపడ్డాడు.


"అలా కాదులే కుటుంబరావూ, పోలీసులు తప్పకుండా పట్టుకునిస్తాగ్లె—దిగులు పడక" మేష్టారు భుజం తట్టి మరీ ధైర్యం చెప్పారు.

"మన అదృష్టం ఏం చెప్తామండి. వస్తానండీ" వెళ్ళిపోయాడు.

"మేష్టారండి. మన సామాన్లు ఏం పోయినాసరే పోలీసులు వెతికి పట్టుకుని మనకిస్తారాండీ" ఒక శిష్య పరమాణువు చేతులు కట్టుకుని ధర్మ సందేహం వెలిబుచ్చాడు.

"నీ పెన్సిలుముక్క పోతేమాత్రం వెతకరుగానీ, తర్వాత ప్రశ్న రాసుకో. భారత రాజ్యాంగం ముఖ్య లక్షణములేవి ?" మేష్టారు మొదటి మూడ్‌లోకి వచ్చేశారు.

యస్సైగారు సిగరెట్ నోట్లో పెట్టుకుని అగ్గిపుల్ల ఫర్రున గీసుకున్నారు. ఇలా అంటించుకున్నారో లేదో అలా ఆర్డీవోగారి జవాను దూసుకొచ్చేశాడు. వచ్చినా, వచ్చినవాడు సాక్షాత్తూ ఆర్డీవోగారి సేవకుడంతటి



వాడు కాబట్టి వచ్చిన కోపాన్ని పక్కకి నెట్టూ "ఏవిటోయ్" అన్నారు సీరియస్‌గా.

వాడంతకంటే సీరియస్‌గా జవాబిచ్చాడు. "మిమ్మల్నయ్యగారర్జంటుగా వున్నపళాన రమ్మన్నారు."

యస్సైగారు యంత్రంలా లేచి "పద వస్తున్నా" అనేసి సిగరెట్ యాష్ట్రేలో కుక్కేస్తూ అయ్యగారి దగ్గరికి బయల్దేరేశారు.

"ఏ వి ట య్యా మీ డిపార్ట్‌మెంటసలు పరమ యూస్లెస్‌గా తయారైంది. అసలు వర్క్ చేస్తోందా. రాత్రీ, పగలూ నిద్దరోతోందా. ఇంతమందున్నారసలు. ఎందుకు మీరంతా. సిటీ అంతా వరస్టయిపోయింది. అసలేవిటీ దొంగతనాలు. మీరంతా కళ్ళు మూసుకోబట్టే నైట్ వాచర్లున్న ఇళ్ళల్లోనే ఎంతెంత ధైర్యంగా దొంగతనాలు జరుగుతూంటే- మిగిలిన సాదా మనుషులు బతకాలా వద్దా. మీ డిపార్ట్‌మెంటంతా పెద్ద డ్రామా. పరమ న్యూసెన్సు...."

ఇలా ఆర్డీవోగారు అర గంటసేపు కామాలు, ఫుల్‌స్టాపులు లేకుండా ఏకధాటిగా కురిపించిన తిట్లూ, దీవెనల్నిపోగేసి, చెత్తా చెదారం విడదీసి చూస్తే యస్సైగారికి లభించిన సారాంశమేవిటంటే - అయ్యగారింట్లో ఒక చోర శిఖామణి ప్రవేశించి వారి సతీమణి మం॥శసూత్రం, గొలుసు తెంపుకుని ఉడాయించాడు. సదరు బ్రూట్‌ని, రాస్కెల్‌ని, బాస్టర్డ్‌ని పట్టి బంధించి ఏకీలుకాకీలు విరిచేసి చితకబొడిచి.. ఇలా ఆయన చెప్పారు. కానీ సదరు ఆరు తులాల ఆభరణాన్ని త్వరలో హాండోవర్ చెయ్యమని చెప్పకుండా చెప్పారు. అయ్యా అదీ సంగతి.

యస్సైగారు అయ్యగారింటి నుంచి రాగానే కుర్చీలో కూలబడి తల చేతుల్తో పట్టుకుని, నోరు మూసుకునే పెదాలు బాగా విడిపోకుండా, శబ్దం సెంటీమీటరు దాటకుండా జాగ్రత్తలు పడుతూ, ఏమేవిటో అనుకునేశారు. పిదప అటూ,ఇటూ చూసి లెంపలేసుకున్నారు. పిమ్మట చిత్రగుప్తుడ్ని పిలిచి చిఠా తెప్పించారు. దాంట్లో ఒక జాతకాన్ని •సెలక్ట్• చేసుకుని •వాడి•ని పిలవసంపారు.

తెల్లారాక ఆర్డీవో అయ్యగారు స్టేషన్‌కి దయచేశారు. లాంఛనాలు ముగిసిన తర్వాత ఉచితాసనంలో ఆసీనులయ్యారు. తర్వాత యస్సైగారి సైగననుసరించి హెడ్డుగారు "దొంగ"ని ఈడ్చుకొచ్చారు. వాడిని చూసి యమకీవితో అయ్యగారు ప్రశ్నించారు. "ఏరా, ఎద్దులాగున్నావు. ఇలాంటి దిక్కుమాలిన పనులు చెయ్యొచ్చునా?

సొమ్ము వాడుకోడమనుకున్నావా. "యస్సైగారు ఉరిమి చూసి. దగ్గరికెళ్ళి జుట్టు పట్టి ఊపి లాగి తన్నారు.

"బాబోయ్ నాయనోయ్...." వాడు లుంగలు చుట్టుకున్నాడు.

అయ్యగారు ఈ గలాభాకి చిరాకుపడి చెయ్యూపేశారు. హెడ్డుగారు దొంగని నిష్క్రమింపజేశారు.

అంతట యస్సైగారు జేబులోంచి ఎర్ర కాయితం పొట్లంతీసి అయ్యగారికేసి చూపుతూ "చూడండి" అన్నారు వినయంగా. అయ్యగారు అందుకుంటూనే "ఏవిట"న్నట్లు చూశారు.

"బంగారమండి. ఒక్కరోజుకే కరిగిం

# బి. యన్. రెడ్డి

తనదైన రాజ్యలక్ష్మి
వెర్రితలలు వేస్తున్న
కౌరవులపాలై
అస్తవ్యస్తమవుతున్నా
నోరు మెదపలేని స్థితిలో
ఆవేదనా అంపశయ్యపై
తుది రోజులు గడిపిన
చిత్రరంగ భీష్ముడు
కదలి వెళ్ళిపోయాడు
"మల్లీశ్వరి" చిత్రశిల్పి
మరి లేడు

—పులిచేరి రామమోహనరావు

తప్పయిపోనాదండి దొరగారు. అది తవరిల్లని నాకసలు తెల్దండి. తెత్తే ఆ చాయలకన్నా ఒచ్చేవోణ్ని గాదండి" బాపురుమన్నాడు.

"మాఇంట్లో కాకపోతే ఇంకెవరింట్లో నన్నా చేస్తావన్నమాట. దొంగతనం తప్పు గాదురా" దొరగారెంతో జనరస్‌గా మందలించారు.

"ఏంట్రా ఫూల్. దొంగతనం చెయ్యటమంటే ఇనప్పెట్లో ఉన్న నీ బాబుగాడి

NOTICE

Financially sound parties and can invest more than Rs 10,000 for interest may Contact-

Mr. Gopali Eraiah. M. A.,
KOSIGI-518 313
Kurnool (Dist) (A.P.)

To establish a Pharmaceuticals & drugs manufacturing Company in the Industrial Estate of ADONI (A. P).

మొత్తం 90
గల నమూనా

| | | | |
|---|---|---|---|
| 21 | 26 | 19 | 24 |
| 30 | 15 | 28 | 17 |
| 23 | 22 | 25 | 20 |
| 16 | 27 | 18 | 29 |

## కొత్త సంవత్సరపు బంపర్ ఆఫర్

(అమ్మకము పెంచుట కొరకు పథకం)

మొదటి బహుమతి : మొత్తం సొల్యూషన్ సరియైనది అయినచో ఒక వెయ్యి నగదు. రెండవ బహుమతి : పై మూడు అడ్డ వరుసలలో సరియైనది అయినచో అయిదు వందలు నగదు. మూడవ బహుమతి : సోని సూపర్ డీలక్స్ 3 బ్యాండ్ ట్రాన్సిస్టర్ 250 లేదా ఎక్కువ ఎంట్రీదారులకు ధర : 270/-లో సగం ధర.

నిబంధనలు : 1. ఖాళీ కాగితముపై 16 నుండి 31 వరకుగల అంకెలను ఒకేసారి ఉపయోగించి ఎటుకూడినా మొత్తం 94 వచ్చునట్లు వేయాలి. 2. సీల్డుసొల్యూషన్ మా కార్యాలయమందుంచబడినది. అది ఎమ్. డి.చే స్వయంగా తెరువబడును. 3. ఈ పోటీకి ఎంట్రీ ఫీజు లేనందువల్ల మొదటి మరియు రెండవ బహుమతులు మా సీల్డు సొల్యూషన్‌తో సరిపోయినప్పుడు మాత్రమే ఇవ్వబడును. అట్లు లేనియెడల మొదటి రెండవ బహుమతులుండవు. 4. మూడవ బహుమతి గెలుపొందినవారికి పోస్టేజీ,ప్యాకింగ్ ఇన్సూరెన్సు లెదర్ కేస్ ఖర్చులు మొదలయినవి చెల్లించాలి. మూడవ బహుమతి గెలుపొందినవారికి నగదు బహుమతులుండవు. 5. ఒక ఎంట్రీదారుడు ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. 6. లావాదేవీలు అలీఘర్ సివిల్ కోర్టునందు మాత్రమే. 7. ఎంట్రీలు హిందీ లేక ఇంగ్లీషులో మాత్రమే పంపాలి.

ముగింపు తేదీ: 24-1-78 ఫలితం : 26-1-78

MAYUR TRADERS (AJV-94) Jaiganj, ALIGARH-.

ఐటెక్స్
కాటుక & తిలకము
నాణ్యతలో గొప్పవి
అందమైన రంగులు










33 సంవత్సరముల అనుభవము వేరు విధముగ వుండుటకు వీలులేదు.

ARAVIND
LABORATORIES
MADRAS-600 033

AL:T2


చేశాడండి దొంగరాస్కెల్. ఇవ్వాళ పది గంటలకి కోర్టుకి తీసుకెళ్దావనుకుంటున్నానండి."

అయ్యగారు కళ్ళెగరేసుకుని నవ్వుకున్నారు. దాని అర్థం బోధపడక యస్సైగారు మకతికపడిపోయారు.

అయ్యగారి నిష్క్రమణానంతరం యస్సైగారు "దొంగగార్ని" సందర్శించారు. "నన్నెప్పుడంపిత్తారండీ" దొంగగారు సూటిగా అడిగారు.

"ఏంటంత తొందరా" యస్సైగారు నిదానంగా చిరాకుపడ్డారు.

"ఏవయ్యా, కుటుంబరావూ నెల రోజులుగా అదేమాటా, ఆచూకీ ఏమైనా తేలిందటనా, పోనీ కొంచెం ఏమైనా తడిచెయ్యాలేమో కనుక్కోపోయావా" మేష్టారు కుటుంబరావుని నిలబెట్టి కదిపారు.

"ఏం చేసేదండి, తడపటానికైనా పైసలెయ్యండి. మా యింటిది మొక్కు తీర్చటానికీ, పొలంపన్లకీ అడ్డుపడద్దని తాకట్టెడదావనుకున్నానండి. తాతల్నాటి రాగిబిందెని అమ్మటానికి మనసొప్పలేదండి. చింతపిక్కంత మందం గంగాళవంత బిందె నీళ్ళతోపాటు సిత్రంగా ఎత్తుకుపొయ్యాడండి. తల్చుకుంటంటే ముద్దనోటికెక్కటం లేదండి" కుటుంబరావు ఉసూరుమంటూ సొద వెళ్ళబోసుకున్నాడు.

"ఆమధ్యనెవరో ఆఫీసరుగారి వస్తువాహటి తెల్లారేపాటికల్లా పట్టుకున్నారటయ్యా. నువ్వు స్టేషనుకెళ్ళి ఇంకాస్త గట్టిగా అడక్కపోయావా."

"అడుగుతూనే వున్నానండి. రోజూ అడుగుతుంటే ఆ కాకీ బట్టలాయన విసుక్కుంటున్నాడండి" అతను వెళ్ళిపోయాడు.

ఆర్డీవోగారి నైట్ వాచర్ కొడుకు అంతవరకు రహస్యాన్ని బిగపట్టుకున్నాడు. ఇప్పుడు బుడుంగున వదిలేశాడు. "అంతా ఉత్తదేనంటండి మేష్టారూ. ఆ దొంగోడు అమ్మగారి గొలుసు సగమేనంటండి తెంపుకుంది. మా నాన్న మాతో అన్నాడండి. ఎక్కడా అనొద్దన్నాడు. మరైతే మేష్టారండీ, అయ్యగారు అట్లా ఎందుకన్నారండీ - బాంబులాంటి ప్రశ్న.

మేష్టారికి ఎందుకనోగాని గుండె జల్లుమంది.

"మరైతే పోలీసులకి దొంగ దగ్గర మొత్తం బంగారం ఎట్లా దొరికిందండీ" మరో శిష్యుడు లా పాయింటు లాగేశాడు.

"అవన్నీ మీకెందుకు, నోర్మూసుక్కుని అశోకుడి ఘనకార్యాలు రాయక" మేష్టారు పిల్లల్ని గసిరేశారు.

యస్సైగారి ఒంట్లో రక్తమంతా ఎవడో దొంగతనం చేసినట్లుంది. మనిషి శరీరమైతే కుర్చీలో వుందిగాని కాళ్ళు అలా, చేతులు ఇలా మనిషి ఎలాగోలా పడివున్నట్లుంది.

ఆవాళ పొద్దుటే ఆయన షేవ్ చేసోకటానికి సోప్ పట్టించుకుంటుండగా, ఒక పోలీసు వగరుస్తూ, పరుగుతీస్తూ వచ్చాడు. మాజిస్ట్రేటుగారింట్లో దొంగపడి ఏమో వస్తువులు ఎత్తుకుపోయాడట. మాట చెవుల్లో పడటమేవిటి, ఉన్నపాటున లేచి మాజిస్ట్రేటుగారి సన్నిధిలో పడిపోయాడు. అక్కడి సమాచారము, ఆశీర్వాదము పోగేసి మూటకట్టుకుని, నెత్తి నెట్టుకుని ఇంటికొచ్చి తలంటుకున్నాకగాని మనిషి తేరుకోలేకపోయాడు.

రిపోర్ట్ తీసి పదోసారి చదివారు. మూడు పట్టుచీరెలు, అయిదు ఫాంట్లు, రెండు రిస్టు వాచీలు, ఒక టేబిల్ వాచీ, మూడు వుంగరాలు, ఒక రేడియో, రెండు వెండి కంచాలు, ఎనిమిది స్టీలు గ్లాసులు. -వీటిల్లో చాల వరకు ఆయనగారి ఆప్తుల, స్నేహితుల ప్రజంటేషన్స్ అట. ఆర్డీవోగారి గండం గడిచేసరికి తల్ప్రాణం చివరికొచ్చేసింది. ఇంతలోకే ఇది ముంచుకొచ్చింది. ఎలా.. ఎలా.

గాఠిగా ఆలోచన మొదలేశారు.

ప్రవేటయిపోయింది. సరదాగా మేష్టారూ పిల్లలు కబుర్లాడ్తున్నారు. "మేష్టారండీ, మా దొరగారింట్లో పోయిన సామానంతా దొరికిందండీ" హెడ్డుగారి సుపుత్రుడు సగర్వంగా చెప్పాడు.

ఎట్లారా, ఎక్కడంటా? మేష్టారు అప్రయత్నాసక్తితో అడిగారు.

"గుంటూర్లో అమ్మగారు చెప్పిన చీర లాంటిదాన్ని ఒక చోట చూసి, ఆళ్ళని దబాయిస్తే, ఆళ్ళు దొంగోడి ఆచూకీ చెప్పారంటండి. ఆడ్ని పట్టుకుంటే సామానంతా దొరికిందంటండి. మా నాన్న ఇంకేంటో చాలా చెప్పాడండి" అని ఇంకొంచెం దగ్గరకి జరిగి "వారం రోజులకీ సామాను పట్టుకోలేదని మొన్నే దొరగారు బాగా తిట్టారంటండి. నిన్నే ఇయన్నీ దొరికినయ్యిగదండి ఇంక మా నాన్నోళ్ళకి భయం లేదండి" అని నిట్టూర్చాడు.

మేష్టారు "ఓహో" అనుకున్నారు. మేష్టారు ఆలోచనలో పడేసరికి పిల్లలు ఇళ్ళకి లేచారు. వాళ్ళని పంపి తలుపేసుకో

బోతూండగా నీరసంగా కాళ్ళీడ్చుకుంటూ పోతున్న కుటుంబరావు కన్పించాడు. మన సూరుకోక "ఏవయ్యా నీ వస్తువు సంగతి తేలిందా" అని అడిగారు అతగాడ్ని పిలిచి.

"ఇప్పుడక్కణ్ణించే వస్తున్నానండి. పెద్దపెద్ద ఆఫీసర్ల వస్తువులు తొందరగా పట్టిచ్చారు. నాదనేసరికి ఖిందె యింకా దొరకలేదా అంటే ఆ పోలీసు గంయ్‌మని లేచాడండి. పెద్దోళ్ళతో నీకు పోటీనా అన్నాడండి. పోలీసోళ్ళంటే బాబుగాడు పెట్టిన నౌకర్లా అన్నాడండి. ఇంకా ఏవేంటో చాలా అన్నాడు. ఎందుకులెండి చెప్పటం" అతనికి గొంతు జీరపోతోంది.

మేష్టారు నోరు తెరిచి గుడ్లు వెళ్ళబెట్టేశారు.

"అవునండి. కోపమొచ్చి పెదాలు కొరుక్కొంటే నెత్తురొచ్చిందండి. జుట్టు పీక్కుంటే నొప్పెట్టిందండి. తల గోడకేసి కొట్టుకొంటే బొప్పి కట్టిందండి. ఏం చేసినా నాకే నెప్పి. నన్నొసెదవని ఏం సేత్తానండి నోర్మూసుక్కుని ఏడుత్తానండి" కళ్ళల్లో నీళ్ళూరుతుండగా బొంగురుగా చెప్పాడు.

మేష్టారికి కడుపు తరుక్కుపోయింది. అయినా "బాధపడ్తున్నావా కుటుంబరావూ" అన్నారు అనునయంగా భుజంతట్తూ. అంతకంటే ఏం చెయ్యాలో ఏం చెప్పాలో ఆయనకి అర్థం కాలేదు. అతను కళ్ళుతుడుచుకుని వెళ్ళిపోయాడు.

చెట్టంత మనిషిని ఆ స్థితిలో చూస్తే మేష్టారి గుండె భగ్గుమంది. ఎప్పుడో మర్చిపోయిన కోపం దూసుకొచ్చింది. పిడికిళ్ళు బిగుసుకున్నాయి. "ఎందుకీ పెద్దవాళ్ళు. ఏవిటీ పెద్దవాళ్ళు, ఎవరీ పెద్దవాళ్ళు" అనుకుంటూ పళ్ళు కొరికారు. పళ్ళు కరకరలాడి. కదుల్తూ సలుపుతున్న పాత పన్ను ఊడి రాలింది.

ఆ నొప్పికి ఆవేశం తగ్గింది కానీ కోపం పోలేదు మేష్టారికి. నీళ్ళు పుక్కిలించి వూస్తూంటే తెల్లారే స్కూల్లో ఇన్స్పెక్షనున్న సంగతి గుర్తొచ్చింది. మిగిలివున్న టీచింగ్ నోట్సు గుర్తొచ్చింది.

ఇంట్లోకెళ్ళి గొణుక్కుంటూ టేబిల్ సొరుగులో నోట్సు వెతుక్కుని కుర్చీ జరుపుకూర్చున్నారు. పెన్ తీసుకుని నోట్సు తెరిచారు.

టేబిల్‌మీద బొమ్మని చూడగానే ఆయన కోపం దిగిపోయింది. గాంధీగారి మూడు కోతుల బొమ్మ- మేష్టారి అభిమాన సూత్రం అది.

నోట్సు మొదలేయబోయేసరికి పెన్‌లో ఇంకు లేదు. ఓపిగ్గా లేచి ఇంకు పోసుకుంటూంటే ఆయనకి నవ్వు వచ్చింది. విషాదంగా నవ్వుకున్నారు.

నిర్లిప్తంగా నోట్సు రాసుకోసాగారు. "సమ న్యాయపాలన మన రాజ్యాంగములోని విశిష్ట అంశము. దీనివలన చట్టము ఎదుట అందరును సమానముగా పరిగణింపబడుదురు. పౌరులందరికీ చట్టము నుంచి సమాన రక్షణ, తప్పుచేసిన వారికి సమాన దండన లభించును.." నోట్సునిర్వేదంగా సాగిపోతోంది. ★

రీటా పెద్ద సైజులో కూడా వస్తున్నది

100 ఎమ్.ఎల్

20 ఎమ్.ఎల్.




రీటా మీ కేశ సంపదకు

రీటా ఇప్పుడు సూపర్ ఎకానమి సైజు అనగా పెద్ద సైజులో కూడా వస్తున్నది
4 సీసాల ఖరీదుకే 5 సీసాలు నూనె వస్తుంది.
సూపర్ ఎకానమి సైజు మీకు చాలా లాభకరం